# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)**

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** | **కృత్యపత్రం: 4**

---

కింది గేయాన్ని చదువండి. గేయం ఆధారంగా తప్పొప్పులను గుర్తించండి.

తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ
పోతన్న కైతలో - పొంగి పొరలిన భక్తి
రుద్రమ్మ చాటింది - నీ పరాక్రమ శక్తి
పాల్కురికి కవనాన - దేశి పదములబాట
పలుకె బంగారమౌ రామదాసుని పాట

1. తీయ తేనియ సోన నా తెలంగాణ తప్పు ఒప్పు
2. పాల్కురికి కవనాన - పొంగి పొరలిన భక్తి తప్పు ఒప్పు
3. రుద్రమదేవి నీ పరాక్రమాన్ని లోకానికి చాటి చెప్పింది తప్పు ఒప్పు
4. పాల్కురికి కవిత్వం దేశి పదాలతో కూడి ఉన్నది తప్పు ఒప్పు
5. రామదాసుని పాటలలో ప్రతి మాట బంగారమే తప్పు ఒప్పు

## స్వీయరచన

1. రుద్రమదేవి మన పరాక్రమాన్ని లోకానికి చాటి చెప్పిందని తెలుసుకున్నాం కదా! నీవు తెలుసుకున్న పరాక్రమవంతుల గురించి సొంతమాటల్లో రాయండి.